సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,16 సెప్టెంబర్ 2024


## బంగారం పోయిందంటూ పవన్‌కు ఫిర్యాదు - తప్పుడు సమాచారం అంటున్న పోలీసులు




**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్ సర్కిల్ పరిధిలోని కరప మండలం నడకుదురు గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 23న ఉద్దగిరి వెంకట త్రిమూర్తులు నివాసంలో చోరీ జరిగింది. దీనిపై వారు వెంటనే కరప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే తమకు న్యాయం జరగలేదని తమకు న్యాయం చేయాలంటూ ఆ కుటుంబం చేబ్రోలులోని ఉపముఖ్యమంత్రి పవన్ క్యాంపు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని వారు కోరారు.

ఈ ఫిర్యాదుపై వెంటనే డిప్యూటీ సిఎం కార్యాలయం స్పందించింది. బాధితులవి 320 గ్రాముల బంగారం పోతే పోలీసులు కేవలం 69 గ్రాముల బంగారం తీసుకోవాలని ఒత్తిడి తెస్తూన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన పోలీసుల తీరు ఇలా ఉందంటూ పవన్ కార్యదర్శి ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్ ఆరోపించి తక్షణం ఆ కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు.కాగానడకుదురు గ్రామంలో వెంకట త్రిమూర్తులు భార్య లావణ్య మీడియాతో మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని, సుమారుగా బంగారం 244 గ్రాములు దొంగిలించగా పోలీస్ వారు 69 గ్రాములు మాత్రమే రికవరి చేశారని అదే తమకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి తమ ఇంట్లో దొంగిలించబడిన బంగారు, వెండి వస్తువులు రికవరి చేసి తమకు అప్పగించాలని కోరారు. పోలీసులు మాత్రం వారు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చెప్పడం విశేషం.

# నిమజ్జనోత్సవానికి తరలిరండి







### - నగర గణేష్ ఉత్సవ సమితి పిలుపు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన మండపాలలో పూజలుఅందుకున్న గణనాయకుని ప్రతిమల నిమజ్జనోత్సవ కార్యక్రమం ఈనెల 16వ తేదీన జరగనున్నదని, గణేష్ భక్తులు వారివారి గణనాయకుని ప్రతిమలతో నిమజ్జనోత్సవానికి తరలిరావాలని నగర గణేష్ ఉత్సవ సమితి పిలుపునిచ్చింది.

కాకినాడ నగరంలో మరియు కాకినాడ రూరల్‌లో కలిపి 2 అడుగుల నుంచి 6అడుగులు ఎత్తు వరకు ఉన్న సుమారు 2000 విగ్రహాలు నిమజ్జనోత్సవానికి తరలివస్తాయని, కాకినాడ నగరంలో వినాయక సాగర్, బ్రహ్మంగారి గుడి, వన్ టౌన్ జెట్టి, కోకె నాడా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయ సమీపంలో ఉన్న జెట్టి వద్ద అదే విధంగా కాకినాడ రూరల్‌లోని వాకలపూడి సమీపంలో సూర్యారావుపేట వద్ద వినాయక నిమజ్జనోత్సవాల జరుగుతాయని సమితి జిల్లా కన్వీనర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య తెలియజేశారు. గత ఐదు సంవత్సరాలుగా కరోనా తదితర కారణాల రీత్యా వినాయక సాగర్ ప్రాంగణంలో నిమజ్జనాలు జరగలేదని ఈసంవత్సరం వినాయక సాగర్‌లో నిమజ్జనోత్సవం కార్యక్రమం అధికారుల అనుమతితో పునరుద్ధరించబడిందని మాలకొండయ్య తెలియజేశారు. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో సమితి ఆధ్వర్యంలో కాకినాడ నగరంలో 35 సంవత్సరాలుగా నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని హైదరాబాదు తర్వాత నిమజ్జనోత్సవానికి కాకినాడ అంత ప్రసిద్ధి చెందిందని కాకినాడలో సుమారు 300 నుండి 350 అపార్ట్మెంట్లలో చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. ఇంకా మాలకొండయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం నగర గణేష్ ఉత్సవ సమితి కార్యక్రమాలను విస్తృతపరచడం జరిగిందని, పిఠాపురం, గొల్లప్రోలు, అన్నవరం, తుని, సామర్లకోట, పెద్దాపురం, జగ్గంపేట, పత్తిపాడు ప్రాంతాలలో ఆయా ప్రాంతాల కోకన్వీనర్ల ఆధ్వర్యంలో నిమజ్జనం జరగనున్నదని తెలియజేశారు.

ఈమేరకుఏర్పాట్లు పర్యవేక్షిం చేందుకు సమితి ప్రతినిధుల బృందం జిల్లా వ్యాప్తంగా వారంరోజుల నుంచి పర్యటిస్తోందని దూసర్లపూడి తెలియజేశారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు యావన్మందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

సమితి మాజీ అధ్యక్షుడు,గౌరవ సలహాదారులు దువ్వూరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిమజ్జనోత్సవం రోజున నిమజ్జోత్సవ ప్రాంగణాలలో కాషాయజెండాలుబ్యానర్లతో అలంకరించడం జరుగుతుందని, లైటింగ్, మంచినీరు, స్విమ్మర్లు, వైద్య బృందాలు నిమజ్జనోత్సవం ప్రాంగణాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈవిషయంలో సమితి ప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకొని పని చేస్తారని ఆయన తెలియజేశారు. సమితి కార్యక్రమాలను సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పైడా భవన్ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు సహకారంతో ముందుకు సాగుతున్నాయని దువ్వూరి అన్నారు . వినాయక సాగర్ ప్రాంగణాన్ని పునరుద్ధరింపడానికి సహకరించిన కూటమి స్థానిక ప్రజాప్రతినిధులకు మరియు కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, కాకినాడ ఆర్డిఓ, కాకినాడ డివిజనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మరియు కాకినాడ మున్సిపల్ కమిషనర్ తదితరులకు దువ్వూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఆదివారంసమితి ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ రైతు బజార్‌వద్ద ఏర్పాటుచేసిన వినాయక ప్రాంగణంలోనూ అదే విధంగా ఆసియానా అపార్ట్మెంట్ స్వాతి ఎంక్లేవ్ లలో ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమలను సమితి నాయకులు సందర్శించి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 41 డివిజన్ మాజీ కార్పొరేటర్ గోడి సత్యవతి, బిజెపి సీనియర్ నాయకుడు అరిపిరాల శ్రీనివాస్, దిలీప్ కుమార్ సదనాని, మాజీ కార్పొరేటర్ బొక్క వెంకటరమణ,గోడి వెంకట్, గుర్రాల రవికాంత్,తాతోలు నాగభూషణం,జనసేన నాయకుడు వాసిరెడ్డి సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బి.ప్రత్తిపాడులో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా




గొల్లప్రోలు,మేజర్ న్యూస్ : పిఠాపురం నియోజకవర్గం బి.ప్రత్తిపాడులో రేషన్ బియ్యం మాఫియా ఆగడాలకు అడ్డు ఆపు లేకుండా పోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ రేషన్ మాఫియా యు.కొత్తపల్లి, గొల్లప్రోలు, పిఠాపురం మండలాలను అడ్డాగా చేసుకుని పేదలకు సౌకర్యార్థం కిలో రూపాయి బియ్యం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని మాఫియా గొల్లప్రోలు పట్నానికి కూతవేటు దూరంలో బి.ప్రతిపాడు కేంద్రంగా రేషన్ బియ్యం ఎగుమతి దిగుమతి లావాదీవీలు జోరందుకున్నాయని బి.ప్రత్తిపాడు గ్రామం నుండి గట్టిగా వినిపిస్తున్న మాట. మాఫియాదారులు పేదలకు చెందాల్సిన కిలో రూపాయి పథకం బియ్యాన్ని గొల్లప్రోలు పట్టణ రైస్ మిల్లులతో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న రైస్ మిల్లుల్లో రీసైక్లింగ్ చేస్తూ విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, జగ్గంపేట ఇలా అనువుగా ఉన్న రేషన్ మార్కెట్లకు నకిలీ బిల్లులతో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు అన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నా, నిరోధించాల్సిన పిఠాపురం నియోజకవర్గం సివిల్ సప్లై, పోలీస్, విజిలెన్స్ అధికారులు వెతికిన ఎక్కడ కనిపించడం లేదు అన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. పిఠాపురం, కత్తిపూడి జాతీయ రహదారుల వైపుగా అలాగే కిర్లంపూడి రాపర్తి రాయవరం రోడ్డు మార్గంలో సైతం వందలాది టన్నులు బియ్యం నిలవలు నిరంతరం బి.ప్రత్తిపాడు అడ్డాగా చేరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పానికి తూట్లు పొడుస్తున్నారన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ అడ్డాలో ఇంత జరుగుతున్న. వేలకు వేలు ప్రతినెల వేతనాలు పొందుతున్న విజిలెన్స్, సివిల్ సప్లై యంత్రాంగానికి బి.ప్రత్తిపాడుకు చెందిన చీకటివ్యాపారం కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ బి.ప్రత్తిపాడులో సాగుతున్న అక్రమ పిడిఎస్ బియ్యం కొనుగోలు మాఫియాపై ఉమ్మడి ప్రభుత్వము కొరడా దులిపించాలని పిఠాపురం ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం ఇలాగే కొనసాగితే రాను రాను ప్రభుత్వ సంకల్పం నీరు గారే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వామన జయంతి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ కాకినాడ నగర అధ్యక్షులు రెడ్నంరాజా ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వామన జయంతి ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా స్వామీజీ భాస్కర్ రేంద్ర సరస్వతి విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ విష్ణుమూర్తి అవతారాలలో ఒకటైన వామన అవతారం గురించి అందరిని ఉద్దేశించి ప్రసంగించారు. స్వామిఅవతారం గురించి వివరించారు. భూమ్మీద పాపం పెరిగినప్పుడు శిక్షించడానికి భగవంతుడు మానవ రూపంలో వస్తారని ఆయన వివరించారు. అధ్యక్షులు రాజా మాట్లాడుతూ భగవంతుడు చేసే ప్రతీక్రియ భక్తులను రక్షించడానికేనని అన్నారు.వామనావతారం పరమార్ధం బలిచక్రవర్తి అసురగణానికి చెందినప్పటికీ అయన దీక్ష మరియు భక్తికి విష్ణుమూర్తి సైతం అవతారం ద్వారా తన అభిమానంను ప్రదర్శరించక తప్పలేదన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పెద్దలు రవిశంకర పట్నాయక్, బిక్కిన రోజు, గోవింద్, బానోజీ, రుద్రశర్మ, అనేక మంది మహిళలు హాజరయ్యారు.

## పద్మశాలి అధ్యక్షునిగా బత్తుల నరసింహమూర్తి



ధవళేశ్వరం, మేజర్ న్యూస్ : శ్రీ పద్మశాలి సేవా సంఘం సర్వసభ్య సమావేశం తుమ్మలావ భద్రావతీ భావనాఋషి దేవాలయ ప్రాంగణంలో గల జొన్నాదుల సుబ్బారావు, స్వరాజ్యం సమావేశ మందిరంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జొన్నాదుల రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. అధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు, ప్రధాన కార్యదర్శి ఇమంది కన్నారావులు రాజీనామా చేసినందున ఆయా పదవులను భర్తీ చేయుట, మరో నెలలో రాబోయే కార్తీక వన సమారాదన ఏర్పాట్లకు సమర్ధవంత అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకునేందకు ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొన వలసిందిగా సూచించారు, అందరి అభిప్రాయం మేరకు అధ్యక్షులుగా బత్తుల నరసింహ మూర్తి, ప్రధాన కార్యదర్శిగా వానపల్లి రామక్రిష్ణ, కోశాదికారి నీలం వీర వెంకట సత్యనారాయణ (బాబ్జీ) ఆరు నెలల పాటు విదేశాలకు వెళుచున్నందున ఉప కోశాదికారి ఉడతా మురళీ క్రిష్ణ (గీతాచారి) జమా ఖర్చులు చూడలసిందిగా సూచించిరి, ఈ కార్యక్రమంలో ఆమంచి ఆంజనేయ గురుస్వామి, సప్పా దుర్గాప్రసాద్, చిందం రాధాకిషన్, బొజ్జా సన్యాసిరావు, నేమాని వెంకట రమణ, నందం కుమార్ రాజా, గుత్తికొండ సత్యనారాయణ, కుంట్ల నాగరాజు, ఆనాల గణేష్, నీలి కిషోర్, నందం చిరంజీవి, తంగేటి నాగేశ్వరరావు, వానపల్లి వెంకటేశ్వరావు, నిచ్చెనకోళ్ళ గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో రామకృష్ణ మిషన్ ఉచిత వైద్య సేవలు

### - రోగులు, వారి సహాయకులకు అన్నదానం






**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రి వారి అధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియచేసారు. ఈ వైద్య శిబిరంలో రామకృష్ణ మిషన్ ఆఫీస్ ఇంఛార్జి స్వామి వేద విద్యానంద మహారాజ్, రామకృష్ణ మిషన్ మేనేజర్ స్వామి రఘువీరనంద మహారాజ్ మెడికల్ క్యాంపు సేవలను పర్యవేక్షించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ బి.రాఘవేంద్రరావు, డాక్టర్ నిఖిత పాతూరి, డాక్టర్ శ్రీకృష్ణ పాతూరి, డాక్టర్ ఎస్.కె.ఎన్.మణికంఠ, డాక్టర్ జి.శృతి, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ టి.వి.సుబ్బారావు, డాక్టర్ ఉమా మహేష్, డాక్టర్ ఎస్.సంపత్ కుమార్, జి.యస్. ఎల్.డాక్టర్లు పాల్గొని సుమారు 400మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలియజేశారు. వైద్య శిబిరంలో అవసరమైన 122మందికి రక్తపరీక్షలు, 10మందికి థైరాయిడ్ పరీక్షలు, 8మందికి ఇ.సి.జి లు, 20మందికి ఎక్స్ రేలు, 8గురికి ఫిజియథెరపీ చేసినట్లు స్వామీజి తెలిపారు. వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించి 86మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి 25మందికి కళ్లజోళ్లు, ఆరుగురికి కంటి ఆపరేషన్లు నిమిత్తం వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి కి తరలించారు. ఏజెన్సీ ప్రాంతంలో రామకృష్ణ మిషన్ అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజి విజ్ఞప్తి చేశారు. ఈ వైద్య శిబిరంలో మెడికల్ క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్స్ ఎల్.జి.బి.భగిరథ రాజు రాము, మంగి రెడ్డి, చంద్రరావు, వెంకటలక్ష్మి, కె. రమాదేవి, మల్లికార్జునరావు, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు. రోగులకు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజి తెలిపారు.

## ఇంజనీర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించిన పెరవలి మండలం లయన్స్ క్లబ్

### - భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163 జయంతి వేడుకలు
### - మోక్షగుండం సేవలను స్మరించుకున్న వక్తలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** భారతదేశం గర్వించదగ్గ ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు, మహోన్నత వ్యక్తిత్వంతో దేశప్రజలకు, దేశానికి సేవలు అందించిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 15వ తేదీ ఆదివారం పెరవలి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఇంజనీర్స్ డే వేడుకలను పెరవలి మండలం లయన్స్ క్లబ్ వారు ఘనంగా నిర్వహించారు. పెరవలి మండల కేంద్రంలో పనిచేసే ఇంజనీర్లతో పాటు మండల వ్యాప్తంగా 18 గ్రామపంచాయతీ సచివాలయాల్లో పనిచేసే ఇంజనీర్లు కూడా హాజరైన ఈ సమావేశానికి పెరవలి మండలం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కోలా సీతయ్య నాయుడు అధ్యక్షత వహించారు. ఇంజనీర్స్ డే వేడుకలు సందర్భంగా వృత్తిరీత్యా ఇంజనీర్ గా పనిచేసి రిటైర్ అయిన పెరవలి మండలం లైన్స్ క్లబ్ అసోసియేటెడ్ సభ్యుడు పాస్ట్ డిస్టిక్ గవర్నర్ మాదిరెడ్డి బాబుజీరావు సౌజన్యంతో పెరవలి మండలం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెరవలి మండలానికి సంబంధించిన ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి బాబుజీరావు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య కడు పేదరికం నుండి కట్టుబాట్లనుండి తనదైన శైలిలో తీవ్రంగా శ్రమిస్తూ విద్యపై మక్కువతో విద్యను అభ్యసించి దేశం గర్వించదగ్గ ఇంజనీర్ గా గుర్తింపు పొందారని అన్నారు. మైసూరు సంస్థానానికి 1912 నుండి 1918 వరకు దివాన్ గా పనిచేశారుఅని 1955లో ఆయనకు భారతదేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్న లభించింది అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీర్ గా ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున ఐదవ కింగ్ జార్జ్ నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ అనే బిరుదునిచ్చి సత్కరించారని అన్నారు. సభలో పాల్గొన్న ఇంజనీర్లు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీర్ గా అద్భుతాలు సృష్టించారని మైసూర్లో గల కృష్ణరాజసాగర్ ఆనకట్ట కు అతను చీఫ్ ఇంజనీర్ గా పనిచేశారని హైదరాబాద్ ను మూసినది వరదల నుండి రక్షించడానికి పథకాలు రూపొందించిన వ్యక్తి అన్నారు. ప్రపంచ ప్రసిద్ధి పొందిన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి ఘాట్ రోడ్ల నిర్మాణం కూడా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అద్భుత సృష్టి అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెరవలి హౌసింగ్ ఏఈ విక్టర్ బాబును, విద్యుత్ ఏఈ ఎం డేవిడ్ నిచ్చల్ ను, వర్క్ ఇన్స్పెక్టర్ అడపా శ్రీనివాస్ ను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సాయి, త్రిమూర్తులు, రాజ్ కుమార్, సూరిబాబు, మైకేల్, భరత్, శివకుమార్, భాను, జరేష్, లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం లైన్స్ క్లబ్ అధ్యక్షులు కోలా సీతయ్య నాయుడు పిడిజి మాదిరెడ్డి బాబుజీ రావు పెరవలి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు కార్చర్ల సీతారాం ప్రసాద్ లైన్స్ క్లబ్ సెక్రటరీ బూరుగుపల్లి రాజు ట్రెజరర్ ఏడిద వీర వెంకట సత్యనారాయణ మూర్తి డైరెక్టర్లు సలాది ఉదయభాస్కరరావు ఒంటెద్దు గోవిందరాజులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## శర్నవరాత్రుల పందిరి రాట ముహూర్తం

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** అంబాజీపేట శ్రీ విజయ కనకదర్గ భక్తాంజనేయ స్వామివారి గుడి వద్ద విజయదశమి వేడుకులను పురస్కరించుకుని శర్నవరాత్రులకు సంబంధించి ఆదివారం పందిరి రాట ముహర్తం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలోయ ఆలయ అర్చకులు చంద్రమౌళి కామేష్ పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చే నెల 3 నుంచి అమ్మవారి దసరా మహోత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే మండలంలో కె.పెదపూడి, మాచవరం, పుల్లేటికుర్రు, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం, మొసలపల్లి, ఇరుసుమండ, ముక్కామల, పసుపల్లి, వక్కలంక, కముజువారిలంక, నందంపూడి, తొండవరం, వాకలగరువు, ఇసుకపూపడి, చిరతపూడి గ్రామాల్లో చవితి పందిర్లకు ముహర్తపు రాటను ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పూజలు చేసి ప్రారంభించారు.

## భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవళేశ్వరం పిన్నింటి వారి వీధిలో వినాయక చవితి సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. పిన్నింటి వారి కుటుంబ సభ్యులతో ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ యర్రమోతు ధర్మరాజు, మాజీ సర్పంచ్ పిన్నింటి ఏకబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ళ ఆనందరావు, సావాడ శ్రీనివాసురెడ్డి, కట్టా శ్రీనివాసరావు, బటాని జోషిబాయి తదిరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగి కేదారి చంద్రరావు గుండె పోటుతో మృతి

### - గ్రామానికి పెద్దదిక్కు కోల్పోయేమంటున్న గిరిజనులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రైల్వే విశ్రాంతి ఉద్యోగి మండలానికి చెందిన కేదారి చంద్రరావు(65) శుక్రవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. రాజవొమ్మంగి పంచాయతీ అప్పలరాజుపేట గ్రామానికి చెందిన కేదారి చంద్రరావు రైల్వే ఉద్యోగిగా సుధీర్ఘ కాలంపాటు గుంటూరు జిల్లా బాపట్లలో విధులు నిర్వహించారు. క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన చందద్రావు రిటైర్మెంట్‌కి 8 ఏళ్ళ ముందే వాలంటీ రిటైర్మెంట్ ఇచ్చి తన స్వగ్రామమైన అప్పలరాజుపేటలో ఉంటున్నారు. తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, ఆప్తుల మధ్య గడపాలని నిర్ణయించు కుని తమ గ్రామాన్ని, తమ గ్రామ గిరిజనులు గదప కులస్తులను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తన వంతు సహాయ సహకారాలు అందించారు. ఆయన అప్పలరాజుపేటలో అడుగు పెట్టి 15 ఏళ్ళు గడిచేసరికి అప్పలరాజుపేట రూపు రేఖలని మార్చేశారని గ్రామస్తులు ముక్త కంటంతో చెప్పుకుంటూ ఆపద్భాంధవుడు చంద్రరావు మృతిని జీర్ణించుకోలేక శోక సముద్రంలో మునిగి పోయారు.హిందూ ధర్మాన్ని కాపాడంలో ప్రత్యేక శ్రద్ధ వహించే వారు. గ్రామంలో రామాలయ నిర్మాణానికి, వినాయక గుడి నిర్మాణా నికి, గ్రామ దేవత మరిడమ్మ తల్లి గుడి నిర్మాణానికి చందద్రావు తన వంతు కృషి చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇటీవలవినాయక ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి విఘ్నేశ్వరునికి శక్తి వంచనం లేకుండా నిర్వి రామంగా ఏడు రోజుల పాటు పూజలు నిర్వహించి ప్రతిరోజు సాయంత్రం భజనలు చేసి గ్రామంలో సందడి నెలకో నెలా చందద్రావు ఉండే వారిని గ్రామస్తులు చెబుతున్నారు. తొమ్మిదవ రోజు వినాయక నిమజ్జానికి అన్ని ఏర్పాట్లు చేసి ఇలా జరగడం చాలా దురదృష్ట కరమని గ్రామస్తులు దుక్కిస్తున్నారు. మృతులు చంద్ర రావుకు భార్యరాధ , కుమారుడుసూర్యనారాయణ,, కుమార్తెవీరలక్ష్మి కలరు.

చందద్రావు టిడిపి నాయకుడిగా పని చేస్తున్నారు.మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్ర రాజు, ముప్పన కేశవ్, మాజీ సర్పంచ్ సిహెచ్ అప్పారావు,కనిగిరి దుర్గా ప్రసాద్, తుపాటి వీర్రాజు, యు.ప్రసాద్ అధిక సంఖ్యలో గ్రామస్తులు, టిడిపి కార్యకర్తలు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రకాడ సానుభూతి తెలియపరిచారు.

## బెల్లంతో వినాయకుని అలంకరణ



కాకినాడ,మేజర్‌న్యూస్‌ప్రతినిధి:నగరంలోనిధార్మికభవన్ ప్రాంగణంలో ఉన్న శ్రీ సంపత్ విజయ వినాయకస్వామి వారికి ఆఖరిరోజైన ఆదివారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం బెల్లంతో అలంకారం చేశారు. వినాయకునికి బెల్లం అంటే మహాప్రీతి. ప్రతిరోజు ఆయనకు బెల్లం నైవేద్యం పెట్టాలని చెబుతారు.దీంతో మొత్తం గర్భాలయం బెల్లంతో అలంకరణ చేయడంతో వందల సంఖ్యలో భక్తులు విచ్చేసి తిలకించారు.ఆలయ కార్య నిర్వహణ అధికారి రమణ నేతృత్వంలో డిప్యూటీ కమిషనర్‌కార్యాలయ సూపరింటెండెంట్ కే నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు .నిమజ్జనం అనంతరంబుధవారం భారీ అన్నదానానికి ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాదాయశాఖ పరిధిలో పనిచేసే ఈవోలు ,సిబ్బంది ఆదివారం నాటి పూజల్లో పాల్గొన్నారు.

## తొమ్మిదవ రోజు తల్లి గంగమ్మ ఒడికి తనయుడు గణనాథుడు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి నూకాలమ్మ గుడి వీధిలో గ్రామస్తులుచే తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణేశుడు ఆదివారం తల్లిగంగమ్మ చెంతకు చేరుకున్నాడు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణేషుని భక్తులు బాజా భజంత్రీలు, మేళ తాళాలతో గ్రామ పుర వీదు ల్లో ఘనంగా ఊరేగించుకుంటూ వట్టిగడ్డ కాల్వకు శాంతినగర్ బ్రిడ్జ్ వద్ద గంగమ్మ ఒడికి చేర్చి నిమజ్జనం చేశారు. అలానే సాయిబాబా గుడి వీధి, శివాలయం వీధి, ఎక్స్ ఎంపీటీసీ సత్య సూర్య కుమారి వీధిలో గణనాథుడు 5 రోజుల పాటు భక్తులు చే పూజలు అందుకుని గురువారం తల్లి గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. స్థానిక సీఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో ఎస్ ఐ వెంకయ్య నేతృత్వంలో ఎటువంటి అవాంచ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు విధులు నిర్వహించారు.

# విద్యార్థినీ విద్యార్థుల సాధికారసాధనా సేవలో శ్రీ విధ సేవా సంస్థ





అమలాపురం,మేజర్‌న్యూస్ : పాఠశాల విద్యార్థినులకు విద్యాభ్యాసంతో బాటు, పెరిగే ప్రాయంతో ఉత్పన్నమయ్యే అనేక ఆరోగ్య సమస్యల నివృత్తికి,అలాగే సమాజంలో వారికి ఎదురయ్యే అనేకసవాళ్ళను ధీటుగా ఎదుర్కొనే మానసికస్థైర్యాన్ని పెంపొందించే దిశగా చేపట్టే మోటివేషన్ కార్యక్రమాల్లో భాగంగా, 13న ఇందుపల్లి ఉన్నత పాఠశాలలో చేపట్టిన కార్యక్రమానికి, అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆరోగ్యంతో బాటు, అందమంటే రూపమొకటే కాదు, ఉన్నత చదువుల వల్ల పొందే గౌరవంలోనే నిజమైన అందం, గౌరవం దాగి ఉందని వారు తన ప్రసంగంలో బాలికలకు ఉద్బోధించారు.

ఈ సందర్భంగా తన నియోజక వర్గంలో ఉన్న పాఠశాలల్లో ఈ తరహా కార్యక్రమాలు చేపట్టాలని సంస్థను కోరుచూ, దానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెబుతూ విద్యార్థుల ఉత్తమ భవిత పట్ల తన మక్కువను చాటుకున్నారు. వర్షాలకు ముంపుకు గురయ్యే ఇందుపల్లి ఉన్నత పాఠశాల క్రీడాస్థలం మెరక చేయడానికి నేరుగా నిధుల మంజూరుకు నిబంధనలు అడ్డువల్ల, పంచాయితీ ఆపనిచేస్తే, పంచాయితీ రోడ్ల అభివృద్ధికి రూ.5 లక్షల గ్రాంటును మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామాభివృద్ధికి తాను పూర్తిగా సహకరిస్తానని, దానికి తోడు, ముఖ్యంగా పాఠశాల ఆటస్థలం విషయంలో గ్రామపెద్దలు తమవంతు సహకారంతో ముందుకురావాలని పిలుపునిచ్చారు.పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతోబాటు, వ్యాయామము, క్రీడలు వంటి ఆరోగ్యం పెంపొందించుకొనే భౌతిక కార్యకలాపాల సాధన దిశగా విద్య సాగాలనే సత్సంకల్పంతో "శ్రీవిధ" సేవా సంస్థ యొక్క ఒక విభాగపు కృషికి సహృదయంతో సహకరిస్తున్న రాజకీయ నాయకులు, అధికారులు ముఖ్యంగా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీల అంకిత భావాన్ని కొనియాడుతూ, సదరు స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, సంస్థ చైర్మన్ పోలమూరి ప్రసాదరావు తమ సంకల్పాన్ని వివరించారు. విద్యార్థినులు అన్నిరంగాలలో రాణించాలని, ముఖ్యంగా చదువుకొనే బాలికల్లో పెరిగే ప్రాయంలో ఉత్పన్నమయ్యే అనేక మానసిక, ఆరోగ్య సమస్యలు, ఏవిధంగా కృంగదీస్తాయో, విద్యాభ్యాసానికి ఎలా ఆటంక పరుస్తాయో విద్యార్థినులకు వివరిస్తూ వాటిని అధిగమించే అనేక మార్గాలను సూచిస్తూ,చైతన్యపరచడంలోభాగంగా,సంస్థ ఉపాధ్యక్షురాలు, ప్రముఖ సైకాలజిస్టు పోలమూరి శ్రీ మౌన సోదాహరణంగా వివరిస్తూ, దశలవారీ చేపట్టే కార్యక్రమాలను వివరించారు. శ్రీమౌన సదరు కృషికి మెచ్చి శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, శ్రీమౌన ని దుశ్శాలువతో సత్కరించారు.అనంతరం సంస్థ తరపున బాలికలకొరకు ఏర్పాటు చేసిన కామిసోల్ గార్మెంట్సు శాసన సభ్యులు ఆనందరావుగారి చేతులమీదుగా అందరు బాలికలకు అందజేసారు. సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాపాధ్యాయులు వి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికలు, సైకాలజిస్టు గారి సూచనలు పాటిస్తూ, కిట్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొల్లంగి శివాలినీ అప్పాజీ పాఠశాల మరియు గ్రామాభివృద్ధికి శాసనసభ్యుల సహకారం కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా అమలాపురం మండల టిడిపి అధ్యక్షులు మల్లుల పోలయ్య, గ్రామ జనసేన అధ్యక్షులు నాగిరెడ్డి తాతారావు, మాజీ ఎంపిటిసి మోటూరు బాలాజి, పాఠశాకమిటీ అధ్యక్షురాలు పిల్లా మంగతాయారు, బండారులంక సర్పంచ్ పెనుమాల సునీత, నేదునూరు సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, సంస్థ కార్యదర్శి, సభ్యులు పోలమూరి ధరణి, రమేష్ బాబు, కళ్యాణ్, వికాస్ జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్, ప్రముఖులు వుగ్రింక రాఘవయ్య (రాజేష్), వుగ్రింక రెడ్డినాయుడు (బుజ్జి), కడిమి బేబీ సత్యన్నారాయణ, పులిదిండి అశోక్, పులిదిండి నాగమణి, బండి సర్వేశ్వర రావు, ఉప్పు వెంకటేశ్వరరావు, పోలమూరి ఆనందరావు, కిరణ్, సురేష్, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, పిఇటి బుజ్జి మరియు షుమారు 200 మంది ఉత్సాహపూరిత పాఠశాల విద్యార్థినులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముక్కామల మెరకవీధి రామాలయ గణేశ ఉత్సవకమిటీ వారిచే భారీ అన్న సమారాధన



పెరవలి,మేజర్‌న్యూస్ : ముక్కామల గ్రామంలోని వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ మెరకవీధి రామాలయం వారు వినాయక చవితి పురస్కరించుకుని సెప్టెంబర్ 15వ తేదీ ఆదివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 3 వేల మంది పాల్గొన్న ఈ అన్నసమారాధన కార్యక్రమంలో వివిధ రకాలైన పిండి వంటలతో స్వీట్లు తో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన ముక్కామల మరియు పరిసర గ్రామాల ప్రజలుకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా ఉత్సవ కమిటీ వారు చక్కని ఏర్పాట్లు చేశారు.

## చక్రవర్తి అపార్ట్మెంట్‌లో పెద్ద ఎత్తున అన్నదానం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు పురస్కరించుకుని సామర్లకోట చక్రవర్తి అపార్ట్మెంట్ వద్ద పెద్ద ఎత్తున అన్నదానం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సంగీత విభావరి ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా సంగీత విభావరిలో పాటలు పాడిన గాయకులను అపార్ట్మెంట్ వాసులు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు..శనివారం సాయంత్రం గణపతి విగ్రహ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. .కార్యక్రమంలో అపార్ట్మెంట్ అధ్యక్షులు గోరకపూడి చిన్నయ్య దొర ఉపాధ్యక్షులు మూతిన రాంబాబు. గౌరవ అధ్యక్షులు ముప్పిడి బాబీ..మన్యం సూర్యారావు, మున్నీ, సత్యన్నారాయణ, చిట్టి బాబు, రామచంద్ర రెడ్డి తదితర అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

## జి.రాగంపేటలో ఇ-శ్రమ్ ఇన్సూరెన్స్ కార్యక్రమం

**- బిజెపి అధ్యక్షులు వీరబాబు**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం మండలం, జి.రాగంపేటలో దేశప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సంద ర్భంగా భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇశ్రమ్ ఇన్సూరెన్స్ (రూ.2లక్షల భీమా పథకం) న్ని గ్రామ ంలో అందరికి అందేలా చేయాలనే ఉద్దేశ్యంతో ఇశ్రమ్ ఇన్సూరెన్స్ చేయించే కార్యక్రమం 17వ తేదిన గ్రామంలోని ఏగులమ్మ గుడి వద్ద ఉదయం 10గంటల నుంచి నిర్వహించబడునని, జి.రాగంపేట బిజెపి అధ్యక్షులు మోటుకూరి వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ అవకాశాన్ని గ్రామంలో ఉన్న 16 సం.ల నుండి 59 సం.ల మధ్య వయసుల వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 17న 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

**- ఆర్డీఓ సీతారామారావు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల17 మంగళవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

## గొల్లప్రోలులో ఘనంగా అన్న సమారాధన





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు పట్టణం ఈబీసీ కాలనీలో కొలువుదీరిన రుద్రాక్ష గణపతి మండపం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 11వ గణేష్ నవరాత్రుల వార్షికోత్సవం సందర్భంగా 18 రకాలతో భారీ అన్న సమారాధన కార్యక్రమం అతివైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ పురవీధుల నుండి భక్తులు అధిక సంఖ్యలో రుద్రాక్షగణపతిని దర్శించుకుని పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగిందని గణేష్ మండప కమిటీ నిర్వాహకులు తెలియపరిచారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మండపం కమిటీ సభ్యులు, జ్యోతుల పెద్ద వీరబాబు, కోలా వీర బాబు,వడ్డీ ప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్ కొరడా



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : పి.డి.ఎస్(రేషన్ బియ్యం) అక్రమ రవాణాకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు కాకినాడ జిల్లాలోని గండేపల్లి మండలంలోని జెడ్.రాగంపేట గ్రామములో ఐవోపి బంక్ సమీపములో అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం నంబర్ ఏపి 39 యుహెచ్ 3313ను విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులు అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా, సదరు వాహనం నందు గల 93 బస్తాలలో సుమారు 3,884 కేజీల పి.డి.ఎస్ బియ్యంను గుర్తించటమైనది. సదరు పి.డి.ఎస్ బియ్యం కాకినాడ జిల్లాలోని కిర్లంపూడి మండలానికి చెందిన చెందిన నల్లంశెట్టి లక్ష్మీనారాయణ అను వారికి చెందినది, సదరు పి.డి.ఎస్ బియ్యంను వాహన డ్రైవరు అరట గంగాధర్ తండ్రి వెంకటరమణ, గోనాడ గ్రామం, కిర్లంపూడి మండలం, కాకినాడ జిల్లా వారు నల్లంశెట్టి లక్ష్మీనారాయణ తండ్రి శ్రీనివాసులు, గోనాడ గ్రామం వారి సూచనల మేరకు దివాన్ చెరువు ప్రాంతంలోని పౌల్ట్రీ ఫారాలకు రవాణా చేస్తున్నట్లు పేర్కొన్నాడు. సదరు వాహనము భూముల లోవరాజు, తండ్రి అప్పన్న, కోనలోవ అడ్డతీగల జిల్లా వారికి చెందినది.

సదరు పి.డి.ఎస్ బియ్యంను అక్రమముగా తరలించుట కారణముగా సుమారు రూ 11,28,714/- లు విలువ గల 3,884 కేజీల పి.డి.ఎస్(రేషన్ బియ్యం)ను మరియు పైన తెలిపిన వాహనంను సివిల్ సప్లయ్స్ అధికారులు, గండేపల్లి వారు సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి సదరు పి.డి.ఎస్(రేషన్ బియ్యం) అక్రమ రవాణా చేయుచున్న సంబందిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనది. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి, ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్(చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుంది అని, ఎవ్వరైనా పి.డి.ఎస్(చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపియున్నారు. పి.డి.ఎస్(చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణాకు సంబందించిన సమాచారం ఎవ్వరికైనా తెలిస్తే రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి, ఐ.పి.ఎస్ ఫోన్ నెంబర్ 8008203261కు తెలియచేయవలసినదిగా కోరియున్నారు, సమాచారం తెలిపిన వారి వివరములు గోప్యముగా వుంచబడును.ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు నాగ వెంకట రాజు, వీరబాబు, లోవరాజు మరియు సి.ఎస్.డి.టి కృష్ణ పాల్గొన్నారు.

## కబాడీ అసోసియేషన్ జిల్లా కమిటీ చోటు దక్కించుకున్న సామర్లకోట



సామర్లకోట,మేజర్‌న్యూస్ : కాకినాడజిల్లా కబడ్డీ సంఘం నూతన కమిటీ ఎన్నికల్లో జరిగింది. ఇంకా ఎన్నిక రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నాయకులు ఆంధ్రప్రదేశ్ కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు జి వెంకటరెడ్డి,ఆంధ్ర కబాడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్,కె.రామారావు రిటైర్డ్ జడ్జి,ఎం సుబ్బరాజు ఆంధ్ర కబాడీ ట్రెజరర్,ఎన్ అర్జున్ రావు ఆంధ్ర కబాడీ వర్కింగ్ ప్రెసిడెంట్, బి సత్యనారాయణ అడిషనల్ ఎస్పీకాకినాడ డిస్ట్రిక్ట్,సిహెచ్ మణికంఠ ఎక్స్ సెక్రెటరీ, బి మురళి టెక్నికల్ అడ్వైజర్ వారి ఆధ్వర్యంలో జరిపించడం జరిగింది.
కాకినాడ జిల్లాకు కబాడీ అసోసియేషన్ కమిటీ చోటు దక్కించుకున్న సామర్లకోటకు చెందిన బడుగు శ్రీకాంత్ వైస్ ప్రెసిడెంట్, కొండపల్లి శ్రీనివాస్ సెక్రటరీ, నిమ్మకాయల కిరణ్ కుమార్ ట్రెజరర్‌గా, వేట్లపాలెంకి చెందిన వివిడి ప్రసాద్ జాయింట్ సెక్రెటరీ భోగిళ్ళ మురళి స్టేట్. రిఫరీబోర్డు చైర్మన్ , నియమితులైన వారికి సామర్లకోట పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, మాజీ భీమేశ్వర ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, కౌన్సిలర్ బలుసు వాసు, సామర్లకోట యూత్ ప్రెసిడెంట్ వల్లూరి దొరబాబు, గవర్నమెంట్ హాస్పిటల్ కమిటీ సభ్యులు మళ్ళీ రెడ్డి దుర్గాప్రసాద్, సామర్లకోట యూత్ సెక్రెటరీ తాతపూడి అరుణ్ వంశీ, జనసేన పట్టణ అధ్యక్షులు సరోజ వాసు,తదితరులు వారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# ఆహా ఏమి రుచి.. తింటే మైమరిచి..!

**- అవంతి నగర్‌లో మహా అన్నసంతర్పణ - ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ బెజవాడ**

**- లక్ష ముప్పై ఆరు వేలు పలికిన 'మహా లడ్డులు' - వందలాదిగా తరలివచ్చిన భక్తులు**






**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** అవంతి నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రులు సందర్భంగా ఆదివారం మహా అన్నసంతర్పణ మహా లడ్డు వేలం పాట జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తిమ్మాపురం గ్రామ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ పాల్గొనగా మహా లడ్డు వేలంపాటలో గణపతి విగ్రహ దాత మోదేపల్లి చల్లారాం చంటిబాబు ఇరువురు లక్ష రూపాయలకే కైవసం చేసుకోగా, మరో చిన్న లడ్డును కాలనీ మహిళలు పంతం రమణి అద్వర్యంలో అందరూ 36 వేల రూపాయలకు కలిసికట్టుగా కైవసం చేసుకొని మహిళలు తగ్గేది లేదు అనేటట్లుగా పంతం నెగ్గించుకున్నారు. రెండు లడ్డులు సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ చేతుల మీదుగా వారికి అందజేశారు. అనంతరం మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని సర్పంచ్ బెజవాడ ప్రారంభించారు. ఆహా ఏమి రుచి తింటే మైమరిచి అనేవిధంగా పసందైన వంటకాలతో నోరూరించే విందు భోజనాన్ని తలపించే కల్పించేటట్లుగా బూరి, బూంది, చిట్టి కాజాలు, మూడు రకాల కూరలతో, చక్కని చిక్కనైన పెరుగుతోఏర్పాటు చేశారు.

బాలాజీ నగర్, ఆంజనేయ నగర్, కాలువ గట్టు, మారుతి నగర్, లలిత నగర్, పనసపాడు నుండి విశేషంగా గణపతి అన్న ప్రసాదాన్ని స్వీకరించడానికి వందలాదిగా భక్తులు తరలివచ్చారు. బోలో గణేష్ మహరాజ్‌కి జై, గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు హర్షధ్వానాలతో జేజేలు పలికారు. ఒక్కసారిగా అవంతి నగర్ మార్మోగిపోయింది. ఈ సందర్భంగా సర్పంచ్ బెజవాడ మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ గణపతి నవరాత్రులు ఏర్పాటుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, అవంతి నగర్ కి ఏ కష్టం వచ్చినా ముందు ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సలాది శ్రీనివాస్ బాబు, న్యాయవాది పీఆర్ కృష్ణా రెడ్డి, ఎంపీటీసీ ముద్దన వెంకటరాజు, సాంబశివ, అవంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ గుండా శ్రీనివాస్ కార్యదర్శి అబ్బులు కోసాధికారి గండి శ్రీను ఉత్సవ కమిటీ ఆర్గనైజర్స్ బిందాన సురేష్ బాబు,వినాయక రాజు, గన్ని మురళి, మిర్తి పాటి శ్రీనివాస్, కేశవరాజు, ప్రసాద్, విజయ ప్రకాష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సంత మార్కెట్ సమస్యల పరిష్కారం కోసం కృషి

**- అధ్యక్షులు కడియం శ్రీను**




**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో ఎంతో ప్రాముఖ్యత గల ఆదివారం సంత మార్కెట్ వద్ద ఆదివారం రోజున శ్రీ విజయదుర్గ కూరగాయలు, ఉల్లిపాయలు, చింతపండు, గరం మసాలాల, అన్ని వర్తక వ్యాపారస్థుల సంఘ అధ్యక్షులుగా పెద్దాపురం పట్టణానికి చెందిన ప్రముఖ యువ వ్యాపారవేత్త మరియు టిడిపి నాయకులు కడియం శ్రీనును ఏకగ్రీవంగా వర్తక సంఘ సభ్యులందరూ ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు గుండేపల్లి సుధాకర్, సెక్రటరీగా నారెం వెంకటరమణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడియం శ్రీను మాట్లాడుతూ మార్కెట్‌లో ముఖ్యమైన సమస్యలైన మంచినీరు, లైటింగ్, రోడ్లు, మరుగుదొడ్లు, వ్యాపారస్థులకు, ప్రజలకు అందుబాటులో వచ్చే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారుల చొరవతో పూర్తి చేసేందుకు నూతన కమిటి ఆధ్వర్యంలో తన వంతు కృషి చేస్తానని శ్రీను తెలిపారు.

## ఆనూరు యువకుడికి విశిష్ఠ సేవా పురస్కారం



**పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్:** పెద్దాపురం మండలం, ఆనూరు గ్రామానికి చెందిన కర్రి వీరశివ అనే యువకుడికి విశిష్ఠ సేవా పురస్కారం లభించింది. డా.మొండి రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం కాకినాడలో సూర్య కళామందిరంలో నిర్వహించిన చేయూత సంస్థ 7వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ఉన్న సేవాదాతలకు విశిష్ఠ సేవా అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు)లు పాల్గొని వారి చేతుల మీదుగా సేవాదాతలకు సన్మానం చేసి అవార్డులు అందజేశారు.

## ప్రముఖ సిద్దాంతి ఓబిలిశెట్టి వెంకటేశ్వరరావు మృతి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామానికి చెందిన ప్రముఖ సిద్దాంతి ఓబిలిశెట్టి వెంకటేశ్వరరావు ఆదివారం ఉదయం మరణించారు. ఆయనకు ఏటిపట్టు గ్రామాలలో మంచిపేరు ఉన్నది. వీరి మృతికి పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు సంతాపం వ్యక్తం చేసి, వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంకట జడ్పిటిసి గవరసాన సూరిబాబు, చికం బాబూలు, ఓబిలిశెట్టి నాగభూషణం, గవరసాన నాగేశ్వర రావు, బొజ్జ రెడ్డయ్య, తదితరులు ఉన్నారు.

# టిటిడి వేద పండితులచే శ్రీనివాస గద్యం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** స్థానిక సత్యసాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ బాలగణపతి మందిరము నందు గణపతి నవరాత్రి మహోత్సవములు ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థాన పండితులచే వేద పఠనము, శ్రీ నివాస గద్యం ప్రవచన నిర్వహించారు. భక్తులను వేద పండితులు ఆశీర్వచణములు అందచేసారు. అనంతరం సత్యసాయి నగర్ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో వేద పండితులను దుశ్శాలువతో సత్కరించి తృతీయ వార్షికోత్సవ జ్ఞాపికను అందచేసారు. ఈ కార్యక్రమంలో సత్యసాయినగర్ అభివృద్ధి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# వాడపల్లి ఆలయంలో హైకోర్టు జడ్జి పూజలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల గా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర హైకోర్టు ఉన్నత న్యాయమూర్తి హెచ్.ఎస్.జే. వెంకట జ్యోతిర్మయి దంపతులు స్వామివారిని సందర్శించారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు నాయకులు ముదునూరి వెంకటరాజు, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, కొత్తపేట న్యాయస్థానం సిబ్బంది, సూపర్డెంట్ జ్యోతి తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

# త్వరలో దేశంలోనే తొలిసారిగా వ్యాల్యూయర్స్ పి.జి - డా.బాదం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** వ్యాల్యూయర్స్ వృత్తిని చేస్తున్నవారికి మంచి భవిష్యత్తును కల్పించే దిశగా ప్రయత్నం చేస్తున్నామని డా॥బాదం సుందరరావు అన్నారు. జవహర్‌లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.మురళీకృష్ణ దృష్టికి ఈఅంశాన్ని తీసుకుని వెళ్ళగా విధివిధానాలను పేర్కొంటూ నివేదికను అందచేయాల్సిందిగా సూచించారని, వ్యాల్యూయర్స్‌కు పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సును ప్రవేశ పెట్టడం ద్వారా కేవలం మూడు సంవత్సరాలుకే ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశం వుంటుందన్నారు. దేశంలోనే తొలి వ్యాల్యూయర్స్ పి.జి.కోర్సు కల్గిన వర్సిటీగా మన జెఎన్‌టియుకె వినతికెక్కడమేకాక అన్ని ప్రాంతాలవారు ఈ సబ్‌జెక్టుపై ప్రత్యేక దృష్టి పెడతారని అన్నారు.అసోషియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ (ఎ.సి.సి.ఇ) లైసెన్సడ్ సర్వేయర్స్ ఇంజనీర్స్ ఆర్కిటెక్ట్స్ అసోషియేషన్ కాకినాడ శాఖ(లెస్సాక్) మరియు వెల్‌ఫేర్ అసోషియేషన్ అఫ్ లైసెన్సడ్ టెక్నికల్ పర్సనల్ ఆఫ్ అంధ్రప్రదేశ్ (వాల్‌టప్) సంయుక్తాధ్వర్యంలో స్థానిక గ్రంధి కళ్యాణమండపంలో శ్రీమోక్షగుండం విశ్వేరయ్య 163వ జన్మదినోత్సవ వేడుకలు మరియు 57వ ఇంజనీర్స్ డే ఆదివారం ఘనంగా నిర్వహించారు.జవహర్‌లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయ నుండి ఇటీవల డాక్టరేట్ పొందిన సందర్భంగా డా.బాదంను అపూర్వరీతిలో సత్కరించారు. ముఖ్య అతిధిగా డా.బాదం



మాట్లాడుతూ వర్సిటీతో కలిసి పి.జి కోర్సు నిర్వహించుకునే అవకాశం త్వరలో రానున్నదని చెప్పారు. ఇంతవరకు ఇటువంటి కోర్సు ఏ వర్సిటీ లనే లేదని చెప్పారు. గత15 సంవత్సరాలుగా డాక్టరేట్ కోసం నిరంతరం కృషిచేయడం జరిగిందని వృత్తిరీత్యా సివిల్‌ఇంజనీర్ రంగంలో బిజీగా వుండటం వల్ల కొంత ఆలశ్యం అయ్యిందన్నారు గత 43 సంవత్సరాల సర్వీసులో అనేక ప్రభుత్వ మరియు ప్రవేటు రంగాలకు సహాయ సహకారాలను అందించడం జరిగిందని వివరించారు. డా.రవీంద్ర నాకు గైడుగా ప్రోత్సాహం అందించారని ధన్యవాదాలు తెలుపుకున్నారు.

డా.బాదం అభినందన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ రంగంలో విశేష కృషి చేసారని అన్నారు. రానున్న తరానికి మోడల్‌గానూ అదర్శవంతమైన వ్యక్తిగా బాదం వుంటారనడంలో అతిశియోక్తి లేదన్నారు. పదిహేనుమంది చేయగల పనిని బాదం ఒక్కరే చేస్తూ అందరికీ మార్గదర్శకులయ్యారని కొనియాడారు. అనేక కంపేనీలు సైతం నిర్మాణరంగంలో సూచనలు సలహాలు తీసుకుంటూ వుంటారని గుర్తుచేసుకున్నారు.

కార్యక్రమంలో తొలుత మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి అతిధులందరూ జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం వాల్‌టప్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాంబాబు, రాష్ట్ర కమిటీ ముఖ్య సలహాదారులు విజయకృష్ణ, ఎ.సి.సి.ఇ.కాకినాడ శాఖ కార్యదర్శి శొంటి దుర్గా ప్రసాద్, కోశాధికారి నాలం భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు డా.వి.రవీంద్ర, జి.సిహెచ్.సత్యనారాయణ, స్వప్నసౌధ చంద్రశేఖర్, టి.వి.శ్రీనివాస్, వై.సుబ్రహ్మణ్యం, లెస్సాక్ కాకినాడ శాఖ అధ్యక్షులు ఎ.వి.ఎస్.రాజా, ప్రధాన కార్యదర్శి ఎమ్.శ్రీహరి, కోశాధికారి ఎ.సత్యవాణి,డా.కోనా నరసింహారావు, డా.ఆర్.శివరామకృష్ణ, డా.సూర్యప్రకాష్,ఎల్.ఎస్.సుబ్రహ్మణ్యం, ఎస్.ఎస్.బలరామ్, పి.మురళీ కృష్ణ, నాగభూషణం, దేవత శేఖర్ తదితరులు డా.బాదంను సత్కరించారు.

## మంగళవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

**– జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం సెప్టెంబర్ 17,మంగవారం ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ మంగళవారం ఉదయం 9.30 గంటలకు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈమార్పును గమనించాలని ఆయన కోరారు.

## ఎన్‌టిఆర్ బీచ్‌లో నిమజ్జనానికి ఏర్పాట్లు







**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ ఎన్‌టిఆర్ బీచ్‌లో సోమవారం గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. రూరల్‌తో పాటు సిటీ నుంచి కూడా భారీ విగ్రహాలు నిమజ్జనానికి ఇక్కడకే తరలివస్తాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో కలసి ఏర్పాట్లు పరిశీలించారు. కాగా ఆదివారం కాకినాడ రూరల్ సిఐ చైతన్య కృష్ణ ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. గజ ఈతగాళ్ల నియామకం, లైటింగ్, ప్రత్యేకంగా రోడ్డు, పార్కింగ్, పోలీస్ బందోబస్తు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు, సందర్శకులు, నిమజ్జన నిర్వాహకులు సహకరించాలని కోరారు.

## ఆల్‌బెండజోల్‌తో రక్తహీనతకు చెక్ - 17న జాతీయ నులుపురుగుల దినోత్సవం

**– డిప్యూటి డిఎం & హచ్‌ఓ డా.సరిత**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 17వ తేదిన జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుం దని, కాకినాడ జిల్లా డిప్యూటి డిఎం & హెచ్‌ఓ డా.సరిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ నులుపురుగు ఈ మాట వినడానికి చిన్నగానే ఉన్న, మనిషికి కలిగించే అనారోగ్యం పెద్దదేనని,చిన్నారులలో రక్తహీనతకు, రోగాలకు కారణమవుతున్న నులుపురుగుల నివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రెండుసార్లు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నాయని, ఈ నెల 17న జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని, ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేసేందుకు జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జూనియర్ కళాశాలలో డిగ్రి ప్రథమ సంవత్సరం, ఐటిఐ, పాలీటెక్నిక్, నర్సింగ్ కళాశాలల్లో చదివే విద్యార్ధులకు ఆల్‌బెండజోల్ మాత్రలును ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ మాత్రలును ఏడాదిలోపు వారికి, తీవ్రమైన అనారోగ్యం గలవారికి ఈ మాత్రలు ఇవ్వరాదని, 1 నుంచి 19 ఏళ్ళ వయసు ఉన్న ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా తీసుకోవాలని, వీటిని తీసుకోవడం వలన నులుపురుగుల నివారణ జరిగి, రక్తహీనత దూరం అవుతుందని, 1 నుంచి 2 ఏళ్ళలోపు పిల్లలు సగం ఆల్‌బెండజోల్ మాత్రను (200 ఎంజి), 2ఏళ్ళకు పైబడినవారు ఒక మాత్ర (400 ఎంజి) తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ మాత్రలను మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత మాత్రమే ఇవ్వాలని, మాత్రను చప్పరించడం, లేదా నమిలి మింగాలని, మధ్యాహ్నా భోజనం అనంతరం చేతులు శుభ్రంగా కడుక్కున్న అనంతరం తీసుకోవాలని, మాత్రలు తీసుకున్న తరువాత ఏ విధమైన ఇబ్బందులు ఎదురైనా వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అలాగే క్రిందిస్థాయి పిహెచ్‌సిల పరిధిలోని వైద్య సిబ్బందికి సూచనలు జారీ చేసినట్లు డిప్యూటి డిఎం & హచ్‌ఓ డా.సరిత తెలిపారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**– ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు, మేజర్ న్యూస్:** విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆకాంక్షించారు. ఏలూరు దక్షిణపు వీధిలోని శ్రీ మార్కండేయ ఓంకార విశ్వేశ్వర స్వామి, అయ్యప్పస్వామి వార్ల దేవస్థానం, శ్రీ గంగా, పార్వతి సమేత జలాపహరేశ్వర స్వామి, శ్రీ మహిషాసుర మర్ధని అమ్మవారి దేవస్థానాలను ఆదివారం బడేటి చంటి సందర్శించారు. తొలుత ఆయనకు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే చంటి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించారు. అదేవిధంగా దక్షిణపు వీధిలోని సదరన్ స్టార్ గణేష్ యూత్, పెద్దదేవుని గుడి ఫ్రెండ్స్ సర్కిల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చవితి నవరాత్రి మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ 2024లో వినాయక చవితి వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించుకున్నారన్నారు. గణనాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు, నాయకులు కరణం గణేష్, దేశు నరసింహారావు, నగిరెడ్డి కాశీనరేష్, సేనాపతి జయకృష్ణ, తవ్వా అరుణ కుమారి, చలువాది శివకృష్ణ బ్రహ్మయ్య, చోడే బాలు, మార్కండేయ స్వామివారి దేవస్థానం ఈవో డిశంకరరావు, అర్చకులు కన్నబాబు,జలాపహరేశ్వర స్వామి ఆలయ అర్చకులు ఘంటశాల జయేంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జి.యర్రంపాలెం బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచిలో దుర్వినియోగం అయిన రూ.67.52 లక్షలు వసూలు



**– అధికారుల సమక్షంలో సెప్టెంబర్ 17 నుంచి చెల్లింపులు**

**– కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జి. యర్రంపాలెం బ్యాంకు ఆఫ్ బరోడా బ్రాంచి లో దుర్వినియోగం అయిన సొమ్ము రూ.67.52 లక్షలను సెప్టెంబరు 17 నుంచి బ్రాంచి నందు చెల్లింపులు జరుపుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. బ్యాంక్ ఆఫ్ బరోడా, జి. యర్రంపాలెం బ్రాంచ్ కు చెందిన వ్యాపార కరస్పాండెంట్ ముతాబత్తుల నానిబాబు ద్వారా కస్టమర్ లకు చెందిన డిపాజిట్‌లను దుర్వినియోగం చేయడం జరిగిందని గుర్తించడం జరిగిందన్నారు. సదరు మొత్తాన్ని సంబంధిత ఖాతా దారులకు చెల్లింపులు జరపవలసినదిగా బ్యాంకు అధికారులను ఆదేశించామన్నారు. ఆమేరకు సదరు మొత్తాన్ని తిరిగి ఖాతాదారులకు చెల్లింపులు జరపాలని బ్యాంకు నిర్ణయించి సెప్టెంబరు 17 మంగళవారం జి. యర్రంపాలెం బ్రాంచి నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ లో జమ చేయనున్నట్లు తెలిపారు. సదరు రూ. 67.52 లక్షలను %వీ/o% విజన్ ఇండియా టెక్ సర్వీసెస్ లిమిటెడ్ నుంచి వసూలు చేసి, 17.09.2024 (మంగళవారం) నుండి మా జి. యర్రంపాలెం బ్రాంచ్‌లోని బాధిత కస్టమర్‌లకు మొత్తాలను రీయింబర్స్ చేయనున్నట్లు బ్యాంకు అధికారులు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారని జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. స్వయం సహాయ సంఘాల కు చెందిన 64 ఖాతాల చెందిన మొత్తం రికవరీ చెయ్యడం జరిగిందని తెలిపారు. గ్రామాల వారీగా గుర్తించిన వివరాలు పుణ్యక్షేత్రం కి చెందిన 15 ఖాతాలకు చెందిన రూ.26,69,000 , కొండగుంటూరు పాకలు కు చెందిన రెండు ఖాతాలకు రూ.81 వేలు , సంపత్ నగర్ కు చెందిన ఆరు గ్రూపుల ఖాతాలకు రూ.5,45,000 లు , జీ.. యర్రంపాలెం కు చెందిన 41 ఖాతాలకు రూ.34,11,757 లు వెరసి రూ.64,06,757 లు దుర్వినియోగం అయినట్లు గా గుర్తించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి పథక సంచాలకులు ఎన్ వివి ఎస్ మూర్తి తెలిపారు. ఇప్పటికే సంబంధిత సమాచారం ఖాతాదారులకు తెలియ చెయ్యడం జరిగిందని తెలిపారు. డిఆర్డిఏ సమక్షంలో సదరు చెల్లింపుల ప్రక్రియను సజావుగా బ్యాంకు బ్రాంచి నందు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## గిరిజనుల సంక్షేమంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలి

**– ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమం వేదిక రాష్ట్ర అధ్యక్షులు గరికి ముక్కు సుబ్బయ్య**

**– సంస్కృతి సంప్రదాయాలు, హిందూ ధర్మాన్ని పరిరక్షించే వారు మాత్రమే ఎస్టీలుగా పరిగణించబడాలి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గిరిజనులు సంక్షేమం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గరికి ముక్కు సుబ్బయ్య కోరారు. మండలంలోని జడ్డంగి గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అల్లూరు జిల్లా ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక గౌరవ అధ్యక్షులుగా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కొంగర బాబ్జి దొర ను నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గరికి ముక్కు సుబ్బయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలులో నిజమైన లబ్ధిదారులు ఎవరు, రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్ ఎవరు అనుభవిస్తున్నారు అనే అంశం పై రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీఎస్టీలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు విద్య, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కాకుండా కేంద్ర రాష్ట్ర పథకాలు ఎస్సీ ఎస్టీలకు సక్రమంగా అందలేదని ఎస్సీ ఎస్టీలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1950 భారత రాష్ట్రపతి ప్రకటన చే ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు సంక్రమించి నట్లు తెలిపారు. ఎస్సీ అంటరానితనం అస్పృశ్యతకు గురైన వ్యక్తులు హిందూ మతాన్ని ఆచరించే వ్యక్తులు రిజర్వేషన్ పొందడానికి అర్హత ఉందన్నారు. ఎస్టీలలో కూడా ఆచార వ్యవహారాలు, ప్రవర్తనలు, సంస్కృతి సాంప్రదాయాలు ఆలంపిస్తున్న వారు, అడవుల్లో నివసిస్తున్న తెగల రూపంలో రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రవర్తించినట్లయితే వారు రిజర్వేషన్ వదులుకోవాలి అన్నారు. ఎస్టీల్లో క్రైస్తవులుగా, ముస్లిం లు గా మారిన వ్యక్తులు బీసీ-సి లుగా రిజర్వేషన్ పొందాల్సి ఉంటుంది అన్నారు. ఎస్టీలో రాజ్యాంగ సవరణ చేసి వారిని వేరు పరిచి భారత రాజ్యాంగ సవరణ కోసం అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నామని దానిలో భాగంగా పార్లమెంట్ లో ఎంపీలకు లికిత పూర్వకంగా తెలియపరిచినట్లు ఆయన తెలిపారు. పార్లమెంటు, లో గానిరాజ్యసభలో గాని నిజమైన గిరిజనులు ఎవరు అనే చట్టం తీసుకురావాలని,నిజమైన హిందు ఆచార్య వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు హిందూ ధర్మాన్ని పరి రక్షించే వ్యక్తులు మాత్రమే ఎస్టీలు గా పరిగణించబడాలని మిగతా వారికి వేరే రిజర్వేషన్ కల్పించాలని జాతీయ స్థాయిలో ఉద్యమం చేస్తున్నట్లు సుబ్బయ్య తెలిపారు. గిరిజనులకు గ్రామాల్లో త్రాగు నీరు, రోడ్లు, ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తాము సూరిబాబు, నాయకులు గంప నాగరాజు, జేఏసీ లీగల్ కన్వీనర్, సమరత సేవ ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమూర్తి విశ్వనాథ రెడ్డి, చోడి శివ కృష్ణ, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లి ధర్మేష్ ప్రసాద్ కుమార్, సింగిరెడ్డి మల్లికార్జున రావు, ఊర పాపారావు, నానాజీ, కాళ్లకూరి రాంబాబు,తోట సూరిబాబుతదితరులు ఉన్నారు.

## ఏఒక్కరైతు నష్టపోకుండా పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకుంటుంది



**-ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్**

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ఇటీవల భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ముదినేపల్లి మండలం వడాలి , కోమర్రు గ్రామాల్లో నీట మునిగిన వరిపంటను ఎన్డీఏ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కని విని ఎరగని రీతిలో వచ్చిన జల ప్రళయం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిందన్నారు. ఈ ప్రభావంతో నియోజకవర్గంలో ముదినేపల్లి మండలంలో12 వేల ఎకరాలకు నష్టం ఏర్పడిందన్నారు. పొలాల్లోని వర్షం నీరు పూర్తిగా బయటకి తరలించాలని పైర్ల నష్టాన్ని తగ్గించుకునేందుకు వ్యవసాయ శాఖ సూచనలు రైతులు పాటించాలన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అంచనాలు రూపొందించిన తర్వాత కార్యాచరణ ప్రారంభిస్తుందన్నారు.వడాలి గ్రామంలో తాగునీరు సమస్యను మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రొయ్యల చెరువులు కారణంగా మంచినీటి చెరువు కాలుష్యం ఏర్పడిందని తెలపగా తక్షణం ఆ చెరువులు సాగును నిలుపుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి , టిడిపి కో కన్వీనర్ కొడాలి వినోద్ , జనసేన మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు చలసాని జగన్మో హన్రావు , పరసా విశ్వేశ్వరరావు, దావు నాగరాజు,బొంగు రవికుమార్, మోటేపల్లి ఆంజనేయప్రసాద్, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్ని రంగాల్లో సమర్థవంతంగా పనిచేస్తుంది -ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్

ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రం అన్ని రంగాల్లో సమర్థవంతంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదులో ఆయన ఫోన్ లో నుండి మిస్ కాల్ తో ముదినేపల్లి ఎన్ డి ఏ కార్యాలయంలో నాయకులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒకరు పార్టీ సభ్యత్వం పొందుట ద్వారా నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , మండల పార్టీ అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి , రెడ్డి రాధిక , చిట్టిబాబు , కొల్లిపర నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఏలూరు రేంజ్ ఐజీ ప్రత్యేక పూజలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏలూరు రేంజ్ ఐజి బి.అశోక్ కుమార్ దంపతులు ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతంపలికి స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చక స్వాములు,నాయకులు ముదునూరి వెంకటరాజు, కరటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, రావులపాలెం సిఐ సి.హెచ్.విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్లు దేశ ప్రగతికి రూపశిల్పులు

**ఏపీ నిట్ డీన్ డాక్టర్ వీరేష్ కుమార్**



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** ఇంజనీర్లు దేశ ప్రగతికి రూపశిల్పులని ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్ తెలిపారు. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్. మూర్తి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద ఇంజనీర్స్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధి డాక్టర్ వీరేష్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును రూపొందించడంలో ఇంజనీర్లు చేస్తున్న నిర్విరామ కృషి వెలకట్టలేనిదన్నారు. మనదేశ ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన గొప్ప ఇంజనీర్, భారతదేశం గర్వించదగ్గ ముద్దుబిడ్డ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని కొనియాడారు. విశ్వేశ్వరయ్య భారతదేశానికి చేసిన సేవలను ప్రభుత్వం మెచ్చుకుని దేశ అత్యుత్తమ పురస్కారమైన భారతరత్న అవార్డునిచ్చి సత్కరించిందని ప్రశంసించారు. ఆయన పుట్టిన రోజును యేటా ఇంజనీర్ల దినోత్సవంగా జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ప్రపంచం ఎదుర్కుంటున్న పలు సవాళ్లు, సంక్షోబాలకు పరిష్కారం చూపే వైవిధ్య భరితమైన ఆవిష్కరణ లను చేపట్టడంతోపాటు వాటిద్వారా అపార అవకాశాలను సృష్టించాలని విద్యార్థులకు సూచించారు. ముందుగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, సాస్ అసిస్టెంట్ డాక్టర్ శ్రీనివాస్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.